26.11.1993 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి: 64, సంచిక: 48, విడిప్రతి: రు. 2.00 లు

Regd. No. HNL. 18

# జమీన్‌రైతు




నూతన దృశ్య సృష్టి
తక్కువ ధరలో ఎక్కువ మన్నికైన
PH: 23446
PHILIPS
ఫిలిప్స్ టి.వి.లు
రేడియోలు - స్టీరియోలు
సేల్స్ & సర్వీస్ డీలర్స్:
SS పాయింట్
17/125 ట్రంక్‌రోడ్
హోటల్ రాజ్‌కోట్ ఎదురుగా
నెల్లూరు


జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి, స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

టర్నోవర్ ట్యాక్స్ దండగే అయింది; బ్రాందీ అంగళ్లే ఖజానాను నింపాలి!

# ప్రభుత్వం దివాలా- ఉద్యోగుల విలవిల!

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారింది. ఖజానాలో పైసా కూడా లేదు. ఉద్యోగుల జీత భత్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ఐ.సి. వంటి ఆర్థిక సంస్థల వద్ద అప్పులు తీసుకుంటోంది. ఇదే పరిస్థితి మరింత కాలం కొనసాగితే రాష్ట్ర ప్రభుత్వం అంగడిని మూసేసి "దివాలా తీసినట్లు" ప్రకటించడం మినహా మరో గత్యంతరం కనబడటం లేదు. గతంలో అయితే అక్టోబర్, నవంబర్ మాసాల్లో సారా పాటల మూలంగా ఆరు వందల నుంచి ఎనిమిది వందల కోట్ల రూపాయల వరకు ప్రభుత్వ ఖజానాకు వచ్చేది. రాష్ట్ర ప్రభుత్వం సారాయి నిషేధం విధించడంతో వివిధ జిల్లాల్లోని ప్రభుత్వ ట్రెజరీలు వెల వెల బోతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు వేతన సవరణ వల్ల రాష్ట్ర ఖజానా పై అదనంగా మరో 450 కోట్ల రూపాయలు భారం పడిందని రాష్ట్ర ప్రభుత్వం అంటోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ముందుగానే ఊహించి వ్యాపారుల మీద టర్నోవర్ టాక్స్ విధించినా పెద్దగా ఫలితం కన్పించలేదు. టర్నోవర్ ట్యాక్స్ పై ప్రభుత్వం ఇస్తున్న వివరణలకు, వ్యాపార వర్గాలు చెబుతున్న లెక్కలకు పొంతన లేక ట్యాక్స్ వసూళ్లు దిన దిన గండంగా తయారయ్యాయి. టర్నోవర్ ట్యాక్స్ వల్ల ప్రభుత్వానికి నికరంగా ఎంత ఆదాయం వస్తుందన్న దాని పై నేటికీ స్పష్టత లేకుండా పోయింది. అక్టోబర్ నెలలో సారాయి పాటలకు బదులు చీప్ లిక్కర్‌ను మార్కెట్లో ప్రవేశ పెట్టి గల్లీ గల్లీకి బ్రాందీ అంగళ్లను తెరవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆశించి ఆ తర్వాత నాలుక కరుచుకుంది. ప్రస్తుతానికి చీప్ లిక్కర్‌ను వదిలేసి అడిగిన వాడికి లేదనకుండా బ్రాందీ షాపుల లైసెన్సులు ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. బ్రాందీ షాపుల లైసెన్సు ఫీజుల మూలంగా వచ్చినంత వరకు రాబట్టు కోవాలన్నది రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా

కొరవ 8 పేజిలో

# ఈ మంత్రులనింకా పదవిలో వుంచాలా?

రాష్ట్రంలో సారాయి నిషేధం తర్వాత 'కల్తీభూతం' అక్కడక్కడా ఒకటీ అరా ప్రాణాల్ని బలితీసుకుంటున్నా కడప జిల్లా మైదుకూరులో జరిగిన సంఘటనలో ఏకంగా 20 మందిని కబళించింది. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి మైదుకూరు అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండటంతో ఈ సంఘటన ప్రాధాన్యం మరింత పెరిగింది. పైగా ఈ దారుణ సంఘటనకు మంత్రిగారి సమీప బంధువొకరు కారణమన్న ఆరోపణ కూడా వచ్చింది. మంత్రిగారి అండదండలతోనే మైదుకూరు ప్రాంతంలో ఈ కల్తీ యజ్ఞం నిరాఘాటంగా కొనసాగిస్తున్నారట. కాగా ఈ దారుణానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి జె.సి. దివాకర్ రెడ్డి కారణమని కాంగ్రెస్ ఎంపి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి, ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆరోపించటంతో

**ఒక మంత్రి స్వయంగా కల్తీసారా వ్యాపారి; ఇంకొక మంత్రి ఆ వ్యాపారులకు సహకారి?**

కొరవ 8 పేజిలో


## మంచి చెడులు చెప్పే మంచి నేస్తం - వాణి పంచాంగం కాలెండర్

- ప్రింటింగ్ అందం - పంచాంగం శాస్త్రీయత
- అక్షరాల పొందిక - సరసమైన వెల
- సంపూర్ణ - సమగ్ర కాలెండర్ 'వాణి'
- గత పదేళ్లుగా వాణి కాలెండర్
- వాడుతున్న లక్షలాది తెలుగు వారికి
- మంచి చెడులు చెప్పే నేస్తం - 'వాణి' కాలెండర్

వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, అంగళ్ల వారికి మీ సంస్థ పేరు ముద్రించి సరఫరా చేస్తాం. ఐదు వేలకు పైన ఆర్డరు చేస్తే ప్రత్యేక రిబేటు ఉంటుంది. వ్యవధి తక్కువగా ఉంది. ఈ రోజే ఆర్డర్ యివ్వండి. ఏడాది పొడుగునా సంతోష పడే మంచి నిర్ణయం తీసుకోండి.

**వాణి ప్రింటింగ్ వర్క్స్**
మధ్యపతివారి వీధి, నెల్లూరు - 524 001.
ఫోన్: 28876, 23565

జనవరి 1994 JANUARY

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆది SUN | 30 | 2 | 9 | 16 | 23 |
| సోమ MON | 31 | 3 | 10 | 17 | 24 |
| మంగళ TUE | | 4 | 11 | 18 | 25 |
| బుధ WED | | 5 | 12 | 19 | 26 |
| గురు THU | | 6 | 13 | 20 | 27 |
| శుక్ర FRI | | 7 | 14 | 21 | 28 |
| శని SAT | 1 | 8 | 15 | 22 | 29 |

Vani Printing Works, NLR. Ph: 28876

# ఉత్తర క్రియలు

జననం :1911



మరణం: 1993

మా ఇంటిదీపం

## శ్రీమతి బెజవాడ భూదేవమ్మ గారు

శ్రీ బెజవాడ రామరెడ్డి గారి ధర్మపత్ని - బుచ్చిరెడ్డిపాళెం

19-11-93 తేది శుక్రవారం పరమపదించింది. ఆమెలేని లోటు మాకు తీర్చలేనిది. వారి ఆత్మకు దైవసన్నిధిలో చిరశాంతికలుగాలని ప్రార్థిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

### వారి ఉత్తర క్రియలు

30-11-93 తేది మంగళవారం శిలాప్రతిష్ఠ

1-12-93 తేది బుధవారం శిలోద్వాసన

నెల్లూరు, దర్గామిట్ట సావిత్రినగర్, Ist క్రాస్ రోడ్డులోని, మా ఇంటి నందు జరుగును. బంధు మిత్రులు తెలియగోరుతాము.

బెజవాడ రామరెడ్డి - భర్త

కొడుకులు- కోడళ్ళు: పట్టాభిరామరెడ్డి- సుజాత, సురేంద్రనాథ్‌రెడ్డి- దేవసేన

కుమార్తెలు- అల్లుళ్ళు: మేనకూరు శ్రీదేవి- శ్రీనివాసులు రెడ్డి
మాగుంట పార్వతి - సుబ్బరామ రెడ్డి
చింతలపల్లి శ్రీలత- ద్విజింధరరెడ్డి

# విస్కీ బ్రాందీలతో కాసుల రాసులు!

తంతే బూరెల బుట్టలో పడ్డట్టుంది జిల్లాలో బ్రాందీ షాపు యజమానుల అదృష్టం. సారా నిషేధం వారి పాలిట కనకవర్షంగా మారింది. ఒక్క సారిగా ప్రభుత్వ సారా దుకాణాలన్నీ మూత పడడంతో మందు ప్రియులకు అప్పుడు బ్రాందీ అంగళ్లే దిక్కు. వారి గొంతుల్లోకి జారే ప్రతి బ్రాందీ బొట్టు ప్రతి విస్కీ చుక్కా ఆ వ్యాపారుల బొక్కసాలను నింపుతున్నాయి. నిన్నమొన్నటి వరకు బ్రతుకు తెరువు వ్యాపారంగా వుండిన అంగళ్లు నేడు కాసులరాశులు కొల్లుకోవలసిన బంగారు గనులుగా మారాయి.

జిల్లా మొత్తం మీద 204 రిటైల్ బ్రాందీ షాపులున్నాయి. ఇంకా నెల్లూరు టౌన్‌లోనే వంద షాపులున్నాయి. పన్నెండు మంది డిస్ట్రిబ్యూటర్లు, నలుగురు హోల్‌సేల్ వ్యాపారులు వున్నారు. 20 రకాల బ్రాందీ విస్కీలు, 4 రకాల జిన్‌లు అమ్మ[illegible] లభిస్తున్నాయి. మొత్తం ఏప్రిల్ 16 వ తేది సారా నిషేధించే వరకు ఈ వ్యాపారానికి పెద్ద వెలుగు లేదు. అప్పటి వరకు నెలకు 50 నుంచి 57 వేల లీటర్ల [illegible] అమ్ముడుపోయేదట. [illegible] విస్కీ నెలలో ఒక లక్షా 50 వేల లీటర్లకు పెరిగింది. [illegible] లక్షా 75 వేల లీటర్ల వరకు అమ్ముడుపోతున్నది కనుక. చిత్తూరు సరిహద్దులలోని పల్లెల్లో తప్ప తక్కిన జిల్లాలో అంతగా నాటుసారా, దొంగసారా లభ్యం కావడం లేదు. త్రాగాలనే కోరిక వున్నవారంతా చచ్చినట్లు బ్రాందీ, విస్కీలే త్రాగాలి. అంగడికి లైసెన్సు ఫీజు కట్టించుకోవడం తప్ప బ్రాందీ వ్యాపారం పైన ధరలపైన ప్రభుత్వానికి కంట్రోలు లేదు. ఎవరిష్టం వచ్చిన ధరకు వారు అమ్ముకోవచ్చు. లైసెన్సు ఫీజు, షాపు నిర్వహణ ఖర్చు, ఎక్సైజ్[illegible] లంచాలు, పోలీసుస్టేషన్ [illegible] లక్ష్య వేసుకొని ఏ అంగడికా అంగడి రేట్లు నిర్ణయించుకుంటుంది. ఏ ఒక్క [illegible] కూడా ఇతర [illegible] వస్తువులవలె [illegible] వారు. అంగడి [illegible] రేటు. ప్రభుత్వం 'సేల్స్‌ట్యాక్స్' టర్నోవర్ ట్యాక్స్‌లను పెంచడంతో వారి పంట పండింది. నిబంధన ప్రకారం ఆరున్నర శాతం అమ్మకం పన్ను, మూడున్నర శాతం టర్నోవర్ పన్ను చెల్లించాలి. కాని అంగళ్ల వారు రెండూ కలిపి 25 నుంచి 30 శాతం వరకు దండుతున్నారు. దానితో ఒక్కసారిగా అనిమత్తు పదార్థాల రేట్లు పెరిగిపోయాయి.

> నెలకు లక్ష లీటర్ల విస్కీ త్రాగుతున్నారు
> నెల్లూరు మందు ప్రియులు;
> బ్రాందీ షాపులు కరెన్సీ కట్టలను
> గోతాల్లో కుక్కుకుంటున్నాయి!

బీరు ధరలు ఇది వరకు 20 నుంచి 25 వరకు వుండేవి. ఇప్పుడు ఖజరహో బీరు ధర రు. 40 లు; నాకౌట్ 38, కింగ్ ఫిషర్ 35 లకు అమ్ముతున్నారు. చవక రకం బీరు ధర రు. 30 లు. విస్కీల ధరలు చెప్పనే అవసరం లేదు. పీటర్ స్కాట్ బాటిల్ ఖరీదు 700 లట; మాన్షన్ హౌస్ క్వార్టర్ సీసా ధర రు 60 లు. మ్యాక్‌డోవల్స్ బ్రాందీ రేటు పాతిక సీసా రు. 50 లు. ఓల్డ్‌మాంక్ రమ్ము వెల రు. 48 లు. కడపలో 20 మంది ప్రాణాలు తీసిన తరహా చవక బారు లిక్కర్ బ్రాండ్‌లు - స్టార్ అయితే రు. 30 లు, బిన్నీ బ్రాండ్ రు. 33 లు. ఒక క్వార్టర్ చీప్ లిక్కర్ [illegible]ందు సారా ప్యాకెట్లకు సమానం. ఇది వరకు ఒక్క ప్యాకెట్ సారాను (90 మి.లీ.) 10 రూపాయలకు [illegible] త్రాగేవారు పేదవాళ్లు; అదే సారాకు రంగు కలిపి, సీసాలో పోసి 16 రూపాయలకు త్రాగిస్తున్నారు వారిచేత. సారా నిషేధం పేదవాడికి చేసిన ఉపకారం ఇది!

> * టర్నోవర్ ట్యాక్స్ పేరుతో నూటికి యాభై శాతం రేట్లు పెంచేశారు.
> * మద్రాసు నుంచి సీసాలు రైళ్లలో ప్రతిరోజూ దిగుతున్నాయి!
> * ఎంత ఎగ్గొట్టినా పన్నులు నెలకు 25 నుంచి 75 లక్షలకు పెరిగాయి!
> * బ్రాందీ అంగళ్ల వేలం పెడితే జిల్లాలో పన్నెండు కోట్లు వస్తుందని ఎక్సైజ్ అధికార్ల అంచనా!

సారా నిషేధం తర్వాత లిక్కర్ వినియోగం 4 రెట్లు పెరిగిందని అంచనా. ఇంతకు క్రితం డ్యూటీ క్రింద జిల్లాలో నెలకు 25 [illegible] రూపాయలు [illegible] అప్పుడది 75 లక్షలకు పెరిగింది. లిక్కర్ వ్యాపారంలో కట్టే పన్ను[illegible] దుకాణాల కంటే ఎగ్గొట్టే[illegible] ఎక్కువ. ఇది వరకు నెల్లూరు [illegible] ఒక్కొక్క బ్రాందీ షాపు లైసెన్సు ఫీజు లక్ష 14 వేలు వుండేది; ఇప్పుడు దాన్ని 4 లక్షలకు పెంచారు. అయినా షాపుల సంఖ్య పెరుగుతున్నదే తప్ప తరగడం లేదు. గూడూరు, కావలి టౌన్‌లలో ఈ ఫీజును 78 వేల నుంచి రెండు లక్షల

కొరవ 7 పేజీలో


## అశ్రునివాళి



జననం: 26.9.1938 మరణం: 14.11.1993

మంచికి మారుపేరుగా అందరి మనసులను
ఆకట్టుకొని ఆప్యాయతతో అందరికీ ఆప్తుడైన

## అల్లంపాటి గోపాల రెడ్డి గారు

14.11.93 తేది 56వ ఏట పరమపదించారు. భగవంతుడు వారి
ఆత్మకు చిరశాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.
పెద్ద కర్మ డిశంబరు 2వ తేదిన నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం,
యల్లాయపాళెంలోని మా స్వగృహమున జరుగును.
బంధుమిత్రులు తెలియగోరుతాము.

కుటుంబసభ్యులు

భార్య: ఇందిరమ్మ తల్లి: రాజేశ్వరమ్మ
కుమారుడు-కోడలు: రామకృష్ణారెడ్డి - రాధిక
కుమార్తెలు-అల్లుళ్లు: జి.వి. శైలజ - రాజశేఖర్
కె. శర్వాణి-రామిరెడ్డి
సోదరుడు - మరదలు: సీతారామరెడ్డి-కామేశ్వరమ్మ
చెల్లెళ్లు-బావలు: చిల్లకూరు గిరిజ - వెంకురెడ్డి
కొండా కౌసల్య-గోపాల్‌రెడ్డి

# సినిమాలపై కసితో నాగిరెడ్డి పునఃప్రవేశం!

అలనాడు బొంబాయి, బెంగాలీ చిత్రాల స్థాయిలో తెలుగులోనూ చలన చిత్రాలు ఉత్తమ ప్రమాణాలతో తయారవ్వాలనే మహత్తరమైన లక్ష్యంతో బి.ఎన్.రెడ్డి, నాగిరెడ్డి, చక్రపాణిగార్లు ఆసియాలోనే బ్రహ్మాండమైన వాహినీ, విజయా స్టూడియోస్‌ను నెలకొల్పారు. ఈనాడు చిత్రనిర్మాణ వ్యయం ఎగబ్రాకి, చిత్రాలస్థాయి దిగజారినందుకు బి.నాగిరెడ్డి ఇటీవల ఎంతో మనఃఖేదం చెందారు. "రేపులు, సెక్స్, అసభ్య సన్నివేశాలు, ప్రేలుళ్లు, హింసతో సినిమాలు నింపేస్తున్నారు. ఆర్టిస్టుల డామినేషన్ ఎక్కువైపోయింది. కనీవినీ ఎరుగని కోటిరూపాయల పారితోషికం గురించి వింటూంటే, ఎంత అనారోగ్యకరమైన వాతావరణం నెలకొనివుందో ద్యోతకమవుతోంది. కాలానుగుణంగా మారుతున్న ప్రేక్షకుల అభిరుచులకు తగ్గట్టు సినిమాలు తీస్తున్నామని అనడం కుంటిసాకు. తెలుగు సినిమారంగం స్థాయిని పెంచిన గూడవల్లి రామబ్రహ్మం, పి.పుల్లయ్య, సి.పుల్లయ్య, వై.వి.రావ్, హెచ్.ఎం.రెడ్డి, చక్రపాణిగారిలాంటి ప్రముఖులు ఈనాడు ఉంటే, ఇప్పటి చిత్రాలకు ఎంతగా బాధపడి ఉండేవారో. ప్రేక్షకుల అభిరుచికి తగ్గ చిత్రాలన్న నెపంతో నాణ్యత లోపించిన, సమాజాన్ని చంపేంతటి చిత్రాలు తయారవ్వాలా? ప్రేక్షకుల అభిరుచిని ఇదివరకటి స్థాయికి పెంచే చిత్రాలను రూపొందించాలనే తలంపుతోనే 15 ఏళ్ల తర్వాత మళ్లీ సినిమారంగంలో ప్రవేశిస్తున్నాను. సబ్సిడీలు, రాయితీలు రాకపోయినా మద్రాసునుంచే అత్యుత్తమమైన చిత్రాలను రూపొందించి, అన్ని తరగతుల ప్రేక్షకులనూ ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తాం" అని 82 ఏళ్ల బి.నాగిరెడ్డిగారు అన్నారంటే

## మద్రాసు సినిమా వార్తలు

ఆ దృఢనిర్ణయం వెనుక ఎంతటి ప్రణాళికలు, పథకాలు వున్నాయో ఊహించుకోవచ్చు. అర్థబలం, అంగబలం ఉన్న ఆయన సదాశయాలను గుర్తించి, ఆయన బాటలో పయనించాల్సిన బాధ్యత చిత్రనిర్మాణంలోని ప్రతి ఒక్కరిమీదా కూడా వుంది. తెలుగు సినిమా రంగానికి మళ్లీ మంచిరోజులు రావాలి. ఈ విషయంలో ప్రేక్షకుల సహకారం కూడా ఎంతైనా అవసరం.

### సత్యనారాయణ అసంతృప్తి

"ఆ రోజుల్లోనూ, ఈ రోజుల్లోనూ ఎవరైనా డబ్బు కోసమే నటిస్తున్నారు. ఐతే, ఆ రోజుల్లో ఇతర నటులతో పోటీ పడి నటించాలనే ఉత్సాహం ఉండేది. ఈ రోజుల్లో అదేదీ? అసలు ఇప్పుడు నేను నటిస్తున్న చాలా చిత్రాల కథలు నాకు ముందే తెలీదు. నా పాత్ర గురించి పొత్తిగా తెలియదు. హీరోకి మాత్రం ముందుగా కథ చెప్తారు; కథ నచ్చకపోతే హీరో కాల్‌షీట్లు ఇవ్వడు గనుక. మిగతా పాత్రధారులకు కథ తెలియడం అనవసరమని చాలామంది అభిప్రాయం. నాలాంటివారు షూటింగ్‌లకు వెళ్తాం. అప్పుడు డైలాగ్‌లు ఇస్తారు. యాక్షన్ ఏమిటో చెప్తారు. ఒకసారి రిహార్సల్. వెంటనే టేక్... ఆ తీయబోయే సన్నివేశానికి ముందు సీక్వెన్స్ ఏమిటో, తరువాత సీక్వెన్స్ ఏమిటో అడిగామనుకోండి - చాదస్తపు నటుడి కింద జమ కట్టేస్తారు. ఇంతకుమించి చెప్పలేం కంఠశోష తప్ప మరే ప్రయోజనమూ ఉండదు" అన్నారు కైకాల సత్యనారాయణ.



పోలీస్‌లాకప్‌లో వినోద్‌కుమార్, విజయశాంతి

# మీనా ఆనందం!

"నిరుడు దీపావళి పండుగ ఎంత భోరగా జరుపుకున్నానో ఈ ఏడు అంత జోరుగా జరుపుకున్నాను." అంది మీనా. షూటింగ్ స్పాట్‌లో కాస్త గ్యాప్ దొరికితే చాలు - ఆ అమ్మాయి ఎన్నో విషయాలను చెప్తూంటుంది. "ప్రతిసారీ దీపావళి పండుగప్పుడు నేను మద్రాసులో ఉండడం మామూలు. బోలెడు టపాసులు కాలుస్తూంటాను. నిరుడు దీపావళికి 'చంటి' చిత్రం షూటింగ్ కోసం రాజమండ్రి దగ్గరున్న రాజోలులో ఉండిపోవలసివచ్చింది. నిర్మాత పెద్ద స్వీట్ల పేకెట్‌ను తెప్పించారు. స్వీట్లు నేను ఒక్క ముక్కయినా నోట్లో వేసుకోను. ఒళ్లొస్తుందని భయం. ఆ రాజోలులో టపాసులు ఎక్కడా దొరకలేదు. ఆఖరికి నేనేం చేశానో తెలుసాండీ? మామూలు అగ్గిపెట్టెలు తెప్పించి, ఒక్కొక్కపుల్ల వెలిగిస్తూ కాలక్షేపం చేశాను. నా పరిస్థితి చూసి ఆ ఊళ్లో ఒక సంపన్నుల గృహిణికి జాలి కలిగినట్లుంది. వెంటనే తన నౌఖరు చేత రాజమండ్రి నుంచి బోలెడు టపాసులు తెప్పించి ఇచ్చింది. నాకు కల్గిన ఆనందం అంతా ఇంతాకాదు. ఆ రాత్రి చాలాసేపటివరకు అవన్నీ కాలుస్తూ గడిపాను. షూటింగ్ పూర్తయి, ఆ ఊరినుంచి తిరిగొచ్చేటపుడు ఆ మహిళకు మరీ మరీ థాంక్స్ చెప్పాను." అంది మీనా.

### "పునర్జన్మ" విజయశాంతి ఊరట

నవంబర్ 15వ తేదీన విమాన ప్రమాదం నుంచి బయటపడ్డ వైనం వివరిస్తూ విజయశాంతి "నేను ముందు వరుసలో కూర్చునున్నా. చిరంజీవి దగ్గరగా కూర్చున్నారు. ఇద్దరం ఏదో మాట్లాడుకుంటున్నాం. కాని విమానం సవ్యంగా

కొరవ 11 పేజీలో




ఈతముక్కల రామిరెడ్డి

జననం: 1898 మరణం:1986

# స్మృత్యంజలి

మా అభివృద్ధి కారకులు,
నిరంతరం మా హృదయాలలో నిలచిపోయిన

## ఈతముక్కల రామిరెడ్డి గారు

బుచ్చిరెడ్డి పాళెం

ఏడవ వర్థంతి 25.11.93 తేది
వారికి మా శ్రద్ధాంజలి ఘటిస్తూ

- కుటుంబసభ్యులు

## నెల్లూరు సంగతులు

(4 పేజీ తరువాయి)

వారి పాలన అలసటతో సరిపెట్టుకొంటున్నారు. కాని ఇక నుంచి అటువంటి ప్రతి పొరపాటు మాని ఆ ధనాన్ని బలహీన వర్గాల సంక్షేమం కొరకు ఖర్చు చేసి ప్రజాభిమానం చూరగొని రాజకీయాల్లోకి రావాలన్నారు. అధ్యక్షత వహించిన మాదాల గోపాలయ్య మాట్లాడుతూ జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వైశ్య ప్రముఖులను గుర్తించి సన్మానించ దలచామని, ఆ స్ఫూర్తితో మరెందరో దాతలు సేవా కార్యక్రమాల్లోకి రాగలరని నమ్మకం. అందువల్ల 25 ఏళ్లుగా సొంత ధనంతో నిర్వహిస్తున్న హోమియో వైద్యశాలకు నూతన భవనం నిర్మించి ఇచ్చిన బి.సి. కస్తూరి శెట్టిని సన్మానింప చేస్తున్నామని చెప్పి అందరి కృష్ణ చేతుల మీదుగా ఆ పని కావించారు. వైశ్య ప్రముఖులు వొమ్మిన సుబ్రహ్మణ్యం, సి.సి. సుబ్బరాయులు శెట్టి, చీదెళ్ల వెంకటేశ్వర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కృష్ణమీరా గ్రంథావిష్కరణ

18 తేది టౌన్‌హాల్‌లో కృష్ణమీరా నాటక గ్రంథాన్ని ఆంగ్ల దర్బార్ బత్తి అధినేత జంధ్యాల కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో కృతికర్త అనంత పద్మనాభ రావును కృతి భర్త వొమ్మిన సుబ్రహ్మణ్యం సన్మానించారు. మాజీ శాసనసభ్యులు కె.వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా రిటైర్డ్ జిల్లా జడ్జి కె.పి. నారాయణ రావు, రోటరీ క్లబ్ గవర్నర్ దొడ్ల భాస్కర రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం శ్రీ శ్రీనివాస నాట్యమండలి వారు ఈ నాటకాన్ని ప్రదర్శించారు. ఇందులో ఆకాశవాణి కళాకారిణి సరస్వతీ లక్ష్మణ్ భర్త మీరాగా, భోజరాజుగా పారిగోపాల్, విక్రంగా వి. శ్రీనివాస రావు, ఐశ్వర్యగా చంద్రసేన, తులసీదాసుగా మస్తానయ్య, దర్గాస్వామిగా డాక్టర్ సుందర్ వాగీశ్వర రావు నటించారు. చాలా రోజుల తరువాత టౌన్‌లో ప్రదర్శించిన సంగీత రసమయ నాటకమైనా ప్రేక్షకులు కరవు కావడం విచారం.

### రైలర్ల సభ

ఎంత కష్టపడ్డా ఎదుగు బొదుగు లేని జీవితాలను అనుభవిస్తున్న రైలర్లు తమ కష్టాలు తీర్చుకొనేందుకు ఏకమై సమైక్యతతో పోరాడాలని ప్రతిన బూనారు. 21 తేది టౌన్‌హాల్‌లో పట్టణ రైలర్ల మహాసభ నిర్వహించి వివిధ తీర్మానాలు చేశారు. వయస్సు మళ్లాక వృత్తిలో కొనసాగలేరని అందువల్ల రైలర్లకు ప్రభుత్వ వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయడంతో పాటు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. పుష్పన్నపనుడిగా విచ్చేసిన సెంట్రల్ అధికారి కె.వి. రావు మాట్లాడుతూ రైలరింగ్ శిక్షణా కేంద్రాలలోని రైలర్లు మిషన్లు కొనుక్కొనేందుకు సెంట్రల్ రుణాలు ఇస్తున్నామని వాటిని తిరిగి కట్టి మళ్లీ రుణ సౌకర్యం పొంద వచ్చున్నారు. పినాకిని గ్రామీణ బ్యాంకు మేనేజర్ కె. హరినారాయణ, న్యాయవాది అబ్బాయి రెడ్డి, రైలర్స్ యూనియన్ నాయకుడు అహ్మద్ బాషా, శ్రీనివాస రావు వేదిక పై ఆసీనులయ్యారు.

### 50 ఏళ్ళ క్రితం

3 పేజీ తరువాయి

పెద్దమనస్సు చేసుకొని ఈ బంగళాను కొన్న క్రయమునకు యిచ్చుసంకల్పించిన ఈ కమిటీ సభ్యులలో ఒకరైన రేబాల పట్టాభిరామి రెడ్డిగారి ఉదార చరితానికి మండలీయులు సదా కృతజ్ఞులుగా తప్పరు.

కమిటీ వారికృపికి మండలీయులెల్లరు దోహద పిల్చి వచ్చి జాబ్లికి ఫ్లాస్కులు ప్రారంభించెట్టు చేయుప్రార్థన.

### నెల్లూరు టవున్‌లో

వినాయకలో - ''మంగమ్మ శపథం'' 17 తేది నుండి ఆడుతుంది.

కొత్తహాలులో - హిందీ చిత్రం 'ఖైదీ' రేపటి నుంచి.

### సణుగుడు

(4 పేజీ తరువాయి)

ప్రపంచ బ్యాంకు సలహాదారుడుగా పంపించాలని రాష్ రలాటా మిలం గొంతు చించుకొని వాదించారు. ప్రపంచంలో ఏ దేశ ఇంజనీర్లయినా సిమెంటు, స్టీలు వాడి వెదురు గడల శక్తితో వంతెనలు నిర్మించ గలరేమో చెప్పమని సవాల్ విసిరారు.

పాపమతడు ఎంత కష్టపడి వాదించినా న్యాయమూర్తికి రుచించలేదు. శిక్ష వేయాల్సిందే నన్నాడు. భారత శిక్షా స్మృతి ఈ ప్రజ్ఞా కోర్టుకు వర్తించదని, కొత్త శిక్షలు విధించాలని క్రింద నుంచి ప్రజలు కేకలు, ఈలలు వేశారు. దాని పైన చర్చ జరిగింది. పురాణాలు నమ్మే వేద భూమి కాబట్టి, పురాణాలు చెప్పే నరకలోకపు శిక్షలు పరమోత్తమమైనవని కొందరు వాదించారు. నూనె బాండలిలో వేయించడం, సున్నపు పాతరలో పుటం పెట్టడం వంటివి మాట్లాడారు. కళేబరాలను గాలికి వదిలేస్తే రాబందులు కూడా తిరిగి బ్రతికి వచ్చి తమనెక్కడ పీక్కు తింటారోనని దగ్గరకు రావడానికి భయపడే అటువంటి వారి కోసం ఖరీదైన నూనె దండగ చేయడం అన్యాయమని ఒకవర్గం హారం చేసింది. జైలు శిక్ష వేస్తే ఇప్పటికే వీరు తిన్న ప్రజా ధనానికి జైలు తిండి అదనమౌతుందని వద్దనుకున్నారు. కొరడా దెబ్బలు కొడితే, ఖరీదైన ఆస్పత్రులలో వైద్యం చేయించుకొని జల్సాగా బ్రతుకుతారని కూడదనుకున్నారు. చివరికి అందరూ ఒక నిర్ణయానికి వచ్చారు. వారిని వేదిక మీద వరుసగా నిలబెట్టి, ప్రజలలో నుంచి వంద మంది ఎంపిక చేసి, కేకరించి ముఖాన ఉమ్మేయించాలన్నది శిక్షగా నిర్ణయమైంది. ఉమ్మేయడానికి నేనంటే నేనని ముందుకు వస్తున్న జనాన్ని అదుపు చేయలేక హాజరైన వారికి చీటీలిచ్చి లాటరీ నడిపి వందమందిని ఎంపిక చేశారు. అందుకే వారినట్లా వేదిక పై నిలబెట్టి వుంచేరు. ఉమ్మేసే ఛాన్సు తగిలిన వారు జనం దృష్టిలో హీరోలై పోయారు. ఎన్నికలలో గెల్చినంత సంబరంగా వారు ఉబ్బి పోతున్నారు.

శిక్ష అమలైన తర్వాత రోడ్ల శాఖ అధికారులను ఆర్‌టిసి బస్ వెనుక సీటులో కూర్చోబెట్టి నెల్లూరు టౌన్ రోడ్ల మీద కాని, నాయుడు పేట రోడ్ల పై కాని ఆరు ట్రిప్పులు అరవై కిలో మీటర్ల స్పీడులో త్రిప్పాలని; పిడబ్ల్యుడి అధికారులను వానలు పడే సమయంలో ఆలపలేరు డ్యాం కాంక్రీటు కట్టడం దగ్గర ''సురక్షితంగా'' వదలి పెట్టాలని తీర్పు చెప్పి న్యాయమూర్తి ఇంటికి వెళ్లి పోయారు.

(నిన్న రాత్రి నాకు వచ్చిన కల ఇది; ఇట్లా నిజంగా జరిగితే ఎంత బాగుంటుందో!)


National నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్' తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాడ్ బాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిటా ఎలక్ట్రిక్ – జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.

National నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి సాంకేతిక విధానంతో తయారు చేయబడింది.

# ☆☆☆ స్మృతి ☆☆☆



## దొడ్ల నారప రెడ్డిగారు

(ప్రముఖ మైకామైనర్- గూడూరు- నెల్లూరు జిల్లా)

ప్రశాంతంగా ప్రకృతి ఒడిలోకేగి 1-12-1993 తేదికి మూడు వసంతాలు కావస్తున్నది.

మాన్యులైన వారి మమతలకు
జ్ఞాపక చిహ్నాలైన మేము అనునిత్యం
వారిని స్మరించుకుంటూ.....

దొడ్ల సరోజనమ్మ - భార్య
డా. ఎన్. ఉషాకిరణ్,
శ్రీమతి ఎమ్. శోభారాణి - కుమార్తెలు

దొడ్ల సుకుమార్‌రెడ్డి - కుమారుడు
డా. ఎన్.ఆర్. సాయికుమార్‌రెడ్డి,
ఎం. రవీంద్రనాథ్‌రెడ్డి - అల్లుళ్లు

మరియు మనుమలు, మనుమరాండ్రు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,